రామ్మూర్తి కళ్ళు పరీక్షించి మందులు రాసాడు ఐ స్పెషలిస్టు సంజయ్‌కుమార్.

''గ్లాసెస్ ఏమైనా...'' గొణిగాడు రామ్మూర్తి.

''అవసరంలేదు. ఈ మందులు వాడండి సరిపో తుంది.''

డాక్టర్ రాసిచ్చిన మందుల చీటీ పట్టుకుని హాస్పి టల్ నుండి బయటపడ్డాడు. ఈమధ్య అతడికి తరచూ తలనొప్పి వస్తోంది. డాక్టర్ అద్దాలు రాసిస్తాడే మోనన్న ఉబలాటంతో ఆ రోజు ఆఫీసుకు సెలవు పెట్టి మరీ వెళ్ళాడు. ప్చ్...తన కోరిక నెరవేరితేనా? రామ్మూ ర్తికి కళ్ళజోడు పెట్టుకోవాలన్న కోరిక ఈనాటిదికాదు. చిరకాల వాంఛ. అద్దాలు అక్కర్లేదన్నప్పుడు మందులు దేనికని అనుకుని ప్రిస్క్రిప్షన్ చించేసాడు కూడా.

రోడ్డుమీద నడుస్తున్నాడన్న మాటేగానీ అతడి మన సంతా గందరగోళంగా వుంది. తన ఈ అతి చిన్న కోరి కను సమాధిచేసిన సంఘటనలు మెల్లమెల్లగా మస్తి ష్కంలో మెదలసాగాయి.

● ● ●

సమితాఫీసులో వెలగబెడుతున్న గుమస్తాగిరి ద్వారా సంక్రమించే చాలీ చాలని జీతంతో సముద్రంలాంటి సంసారాన్ని ఈదేందుకు సాహసిస్తున్నాడు జోగారావు. అతడి ప్రథమ సంతానమే రామ్మూర్తి. వాడికి పదేళ్ళుం టాయి. బోర్డు స్కూల్లో ఏదోతరగతి చదువుతున్నాడు. పుస్తకముంటే పెన్నులేక, పెన్నుంటే పుస్తకంలేక పంతు ళ్ళచేత చింతరువ్వతో దరువు వేయించుకుంటూ తోటి విద్యార్థుల అవహేళన నడుమ దీనాతిదీనంగా విద్యా భ్యాసం కొనసాగిస్తున్నాడు.

మునసబుగారబ్బాయి ముకుందం ఓరోజు ప్లాస్టిక్ కళ్లజోడు తగిలించుకుని స్టిల్ కొడుతూ రామ్మూర్తివద్ద కొచ్చాడు.

నీలిమేఘవర్ణంలో మిలమిల మెరిసిపోతున్న ఆ కళ్ల జోడు రామ్మూర్తిని అమితంగా ఆకర్షించింది.

''కళ్లజోడు బాగుంది. ఎక్కడ కొన్నావ్?'' అడి గాడు.

''నేను కొనలేదు. మా మామయ్య పట్నం నుండి పట్టుకొచ్చాడు. ఎలా వుంది? కత్తిలాలేదూ?'' అంటూ దర్పంగా కళ్లజోడు తీసి రుమాలుతో తుడి చాడు ముకుందం. తనకి కూడా ఎవ్వరైనా అటువంటి కళ్లజోడు కొనిస్తే బాగుండుననిపించింది రామ్మూర్తికి.

రాత్రి పడుకున్నాడన్న మాటేగానీ నిద్ర రావడం లేదు. మాటిమాటికీ ముకుందం కళ్లజోడే ఆ పసివాడి మదిలో మెదలసాగింది.

తెల్లవారురూమున అనూహ్యంగా దిగబడ్డాడు మాధవయ్య. పెదనాన్న రాకతో రామ్మూర్తిలో ఆశ చిగు రించింది. మాధవయ్యకు పిల్లలు లేరు. తమ్ముడి పిల్ల లంటే అతడికి అమితమైన ప్రేమ. వచ్చినప్పుడల్లా పిల్లలకు కొత్తబట్టలు పట్టుకొస్తాడు. వాళ్ళు కోరినవి కొనిస్తాడు.

తన కోరికను పెదనాన్నముందు బయటపెట్టాడు రామ్మూర్తి.

''నూకాలమ్మ జాతరలో రకరకాల వస్తువులు అమ్ముతారు. అప్పుడు నీకు కావాల్సిన కళ్లజోడు కొను క్కుందువుగానిలే'' అభయమిచ్చాడు మాధవయ్య.


పెదనాన్న మాటకు బూరిలా ఉబ్బిపోయాడు రామ్మూర్తి. కళ్ళజోడు తగిలించుకున్నట్లే సంబరపడి పోయాడు. నాటినుండి నూకాలమ్మ పండగ ఎప్పుడొ స్తుందా అని ఎదురుచూడసాగాడు.

అనుకున్న పండుగ వచ్చింది.

జాతర్లోకి సాయంత్రం వెళదామన్నాడు మాధ వయ్య.

మధ్యాహ్నం మూడవకుండానే ఉతికి ఆరేసిన లాగు కమీజు తొడుక్కుని ముస్తాబయ్యాడు రామ్మూర్తి.

పండగ ఊరేగింపుతో మొదలైంది. పులివేషాలు, కోయనృత్యాలు, తప్పెటగుళ్లతో ఊరు మార్మోగు తోంది. జాతరలో రక రకాల ఆట వస్తు వులు, పలురకాల తినుబండారాలు బారులు తీర్చివు న్నాయి.



మాధవయ్య రామ్మూర్తికి లడ్డూలు కొనిచ్చాడు. అతడిక వేవీ తినబుద్ధికాలేదు. ఆ పసివాడి కళ్లన్నీ ప్లాస్టిక్ కళ్లజోడు కోసం ఆత్రంగా వెతుకుతున్నాయి. మొత్తానికి అతడి ఆశ ఫలించింది. ఓ చోట ఆట వస్తువులతో పాటు రెండు పుంజీలు ప్లాస్టిక్ కళ్ల జోళ్ళు కనిపించాయి. జిగేలుమ న్నాయి అతడి కళ్ళు.

మాధవయ్య కళ్ళజోడు తీసి రామ్మూర్తికిస్తూ దాని ధర అడిగాడు.

''రూపాయి ముప్పావలా'' అన్నాడు కొట్టువాడు.

పదిరూపాయల నోటు అందించాడు మాధవయ్య.

''చిల్లరలేదు'' పెదవి విరిచాడు దుకాణదారుడు.

''సరే, చిల్లర పట్టుకొచ్చి తీసుకుం టాన్లే'' రామ్మూర్తి చేతిలోంచి కళ్ళ జోడు లాక్కుని కొట్టువాడికిచ్చాడు.

రామ్మూర్తి మనసు చివుక్కుమంది. తనిన్నా ళ్ళుగా కలలు కంటున్న కళ్లజోడు చేతి కందినట్లే అంది జారిపోవడంతో ప్రాణం జివ్వుమంది.

మాధవయ్య చిల్లరకోసం తిరిగి తిరిగి వచ్చే సరికి కళ్లజోళ్ళన్నీ అమ్ముడైపోయాయి. మచ్చుకి ఒక్కటైనా మిగల్లేదు. ఏడుపొచ్చింది రామ్మూ ర్తికి. అతడి కళ్ళు నిండుకుండలయ్యాయి. గుండెలో తుల్లోంచి దుఃఖం పెల్లుబికింది. అతడిని ఓదార్చడా నికి మాధవయ్య చేసిన ప్రయత్నాలన్నీ విఫలమ య్యాయి.

అత్తెసరు మార్కులతో యస్‌యస్‌సి అయిందనిపిం చిన రామ్మూర్తికి తన పలుకుబడితో ఓ చిన్న ఉద్యోగం వేయించాడు జోగారావు. ఉద్యోగంలో చేరి నిండా మున్నాళ్ళు కాలేదు. నాయనమ్మ కోరిక మేరకు రామ్మూర్తికి పెళ్లికూడా అయిపోయింది. సంసార భారం నెత్తినపడింది. అంతేకాదు, అవివాహితలైన మేనత్తల పోషణభారం కూడా తనమీదే పడింది. దాంతో ఉద్యోగంలో చేరాక కూలింగ్ గ్లాసెస్ కొనుక్కో వాలన్న కోరిక కోరికగానే మిగిలిపోయింది. రామ్మూర్తి నాలుగో పదిలో పడేసరికి మేనత్తలు కాలం చేసారు. తల్లిదండ్రులు దివంగతులయ్యారు. ఉద్యోగమవ డంతో పెద్దకొడుకు విశాఖపట్నం వెళ్లిపోయాడు. బాధ్యతలన్నీ తీరిపోయాయి. ఎప్పటినుండో తనలో నిబిడీకృతమైన కళ్లజోడు కోరిక మళ్లీ తలెత్తింది. ఈ వయసులో మరీ కుర్రాడిలా కూలింగ్ గాగుల్స్ తగి

# కళ్ళజోడు

దూలి వెంకటబాబు

లించుకుంటే ఏం బావుంటుందనుకున్నాడు. కాకతాళీ యంగా తలనొప్పి రావడంతో ఐ స్పెష లిస్టును సంప్రదించాడు. అయితే డాక్టరు మందులు తప్ప కళ్లజోడు జోలికి పోవద్దన్నాడు.

లోకంలో తనవంటి నిర్భాగ్యులకు అతి చిన్న కోరికలు కూడా తీరవే మోననిపించింది.

ఆలోచనలకు స్వస్తిచెప్పి గుమ్మంలో అడుగుపెట్టాడోలేదో ''నాన్నా'' అంటూ ఎదురొ చ్చాడు పెద్దకొడుకు నిఖిల్.

''ఊరునుండి నువ్వె ప్పుడొచ్చావురా?'' అంటూ ఆప్యాయంగా తనయుడి భుజంమీద చేయివేసాడు రామ్మూర్తి.

''ఇప్పుడే వచ్చాను నాన్నా. చూడు నీ కోసం ఏం తెచ్చానో?'' అంటూ జేబులోంచి రేబన్ గ్లాసెస్ తీసాడు.

కలా, నిజమా అనిపించింది రామ్మూర్తికి.

గిచ్చుకుని చూసకున్నాడు.

ఆశగా కళ్ళజోడు అందుకోబో యాడు.

చేయిజారి అద్దాలు కిందపడ్డాయి.

''సారీ నాన్నా. పోతే పోయిందిలే. మళ్లీ వచ్చిన ప్పుడు మరో కళ్లజోడు పట్టుకొస్తాను. నువ్వేం దిగులు పడకు'' అన్నాడు నిఖిల్ నొచ్చుకుంటూ.

విరక్తిగా నవ్వి ఊరుకున్నాడు రామ్మూర్తి.

సకలశాస్త్రాల్లోని వేదాంతసారం ఆ నవ్వులో గోచరి స్తోంది.

★